విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 15, ఆగస్టు 2024 8 పేజీలు

రూ.10 నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయి: కలెక్టర్

-8లో



రాయచోటిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

మౌలిక వసతుల కల్పనకు కృషి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా రూపుదిద్దుతానని పూర్తిస్థాయిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తానని ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు పట్టణంలోని అధికారులు ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. రాయచోటి పట్టణంలో ప్రజలు రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడే వారిని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో -4లో

అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను...

అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి- మూడేళ్లు అవుతున్న విద్యుత్ అందని దౌర్భాగ్యం- తక్షణమే విద్యుత్ సదుపాయం కల్పించాలని అధికారులకు చమర్తి ఆదేశం
వైకాపా నమ్మించి మోసం చేసిందన్న బాధితులు

విశాలాంధ్ర - రాజంపేట: అధికార వాంఛనతో మమ్మల్ని నట్టేట ముంచేశారని అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధిత గ్రామాలైన తోగురుపేట గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు -4లో



వైవీయూని రాజకీయాలకు వాడుకుంటున్న టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర–కడప రూరల్ : బుధవారం కడప నగరంలోని హెూచిన్ మిన్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థినేతలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి జి.వలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి మామిళ్ళ బాబు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవియు ఇంచార్జ్ విసిగా లైంగిక వేధింపులకు పాల్పడిన కృష్ణారెడ్డిని నియమించడం సిగ్గుమాలిన చర్య అని, యోగి వేమన విశ్వ విద్యాలయం దశాబ్దా కాలంగా పరిశోధన ల్లోను, అకాడమిక్ పరంగా ఎన్నో కొత్త ఆవిష్కరణలతో మంచి పేరు వచ్చిందని కాని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యూనివర్సిటీలకు విసిలను నియమించే క్రమంలో వైవియుకి నాన్ టీచింగ్ ఉద్యోగిని పై తీవ్ర లైంగిక వేధింపులకు పాల్పడినా కృష్ణారెడ్డి కి ఇంచార్జ్ విసి గా నియమించడం సిగ్గు చేటు నిర్ణయమన్నారు. విసి గా కృష్ణారెడ్డి ని వెంటనే తొలగించాలని దీని కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన దశల వారి ఆందోళనకు సిద్ధమవుతున్నామని చెప్పాడతా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్, ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు చంద్ర పాల్గొన్నారు.

సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో అక్రమాలను నివారించాలి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం పి పి కుంట వద్ద గత ప్రభుత్వ హయాంలో ఏర్పా టు చేసినటువంటి సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో అనేక అవకతోకలు జరుగుతున్నాయని ఏఐటీయూసీ ఏరియా పి.వి రమణ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో గోపవరం మండలం పిపి కుంట వద్ద సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీని నిర్మించడంతో బద్వేల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆ ఫ్యాక్టరీ ఏర్పడడంతో బద్వేల్ నియోజకవర్గ ప్రజానీకానికి నిరుద్యోగులకు పేద కార్మికులకు జీవనోపాధి కలుగుతుందని చాలా ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆ ఆనందం ఎక్కువ రోజులు బద్వేల్ నియోజకవర్గ ప్రజల్లో కడప జిల్లా ప్రజల్లో నిలవలేదన్నారు. ప్రాజెక్టు కాలనీ 1 ప్రాజెక్టు కాలనీ 2 ఎస్టీ పేద ప్రజలు ఈ జిల్లా ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని వేలాది ఎకరాల తునప్రాయకంగా వదులుకోవడం జరిగినది. భూమి కోల్పో యినటువంటి వారికి కూడా ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగం నోచుకోకపో వడం దుర్మార్గమైనటువంటి పరిస్థితి ఇంకొకటి లేదని అన్నారు ఇప్పటికైనా ఫ్యాక్టరీ యాజమాన్యం కానీ అక్కడ విధులు నిర్వహిస్తు న్నటువంటి అధికారులు గానీ స్థానికంగా ఉన్నటువంటి వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతే మిగతా వారికి అవకాశం ఇవ్వా లని హెచ్చరిక చేశారు లేనిపక్షంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూని యన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు విజయ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా

యర్రగుంట్లలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : నేటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎర్రగుంట్ల పట్టణంలో బుధవారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ పతాకాలు చేతబూని పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అధికారులు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ శోభన్‌బాబు, సీఐ నరేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, ప్రధానోపాధ్యా యులు రామాంజనేయరెడ్డి, ఇతర అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తే ఎందుకు ఉలికిపాటు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నుంచి నగరంలో అభివృద్ధి పనులు మొదలుపెడితే వైసీపీ నేతలు తట్టుకోలేకపోతు న్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ అన్నారు. బుధవారం కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అవినీతితో నిండిపోయిన వ్యవస్థలన్నీ ప్రక్షాళన చేస్తూ కడప జిల్లాలో టిడిపి ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ ప్రజలకు అండగా ఉంటే చూస్తూ ఓర్వలేని కొంత మంది వైసిపి నాయకులు సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యేలను విమర్శించడం సబబు కాదని హెచ్చరిం చారు. గతంలో కమిషన్లకు, అవినీతికి, అరాచకాలకు అల వాటుపడ్డ వైసిపి నాయకులకు ఇప్పుడు అలా లేకుండా ఉండేసరికి మతిభ్రమించి మాట్లాడుతు న్నారన్నారు. అభివృద్ధికి సహకరించి పనులు ప్రారంభిస్తే కడప ఎమ్మె ల్యే మాధవి రెడ్డిని, కమలా పురం ఎమ్మెల్యే పుత్ర చైతన్య రెడ్డిని, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డిని హర్షిం చాల్సిన వీళ్ళు విమర్శిం చడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. శిలాఫల కాలు వేసుకొని ప్రచార ఆర్భాటాలు చేసుకొని కమిషన్లు మాట్లాడుకోవడం వైసీపీ ఎజెండా, పనులు ప్రారంభించి అభివృద్ధి చేయడమే టిడిపి ఎజెండా అని గుర్తు చేశారు. కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లుగా ఉన్నప్పటికీ ప్రస్తుతం టిడిపి ప్రభుత్వంలో ఎటువంటి కమిషన్లు రాలేదని అవినీతికి ఆస్కారం లేకుండా పోయిందని తీవ్ర భావోద్వేగంలో వైసిపి క్యాడర్ కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ఉపాధ్యక్షుడు పి మన్సూర్ అలీ ఖాన్, టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లోకేష్, నగర టిడిపి డివిజన్ నాయకులు రంజిత్, ఐపై బాబు, బోసం శిలాస్, షరీఫ్, చంద్ర, షాకీర్ పాల్గొన్నారు.

ఆగస్టు 14 దేశ విభజన భయానక స్మారక దినం

విశాలాంధ్ర -రాజంపేట: ఆగస్టు 14 దేశ విభజన గాయాల స్మారక దినం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.బుధవారం రాజం పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బీజేపీ మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో దేశ విభజన గాయాల స్మారక దినం సందర్భంగా సెమినార్ నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "విభజన బాధలు ఎప్పటికీ మరిచిపోలేమని, లక్షలాది మంది మన సోదరులు మరియు సోదరీమణులు బుద్ధిలేని ద్వేషం మరియు హింస వలన స్థానభ్రంశం చెందారన్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోయారని వారి పోరా టాలు మరియు త్యాగాల జ్ఞాపకార్థంగా 14 ఆగస్టును విభజన భయానక దినోత్సవంగా జరుపుకుందాం" దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్ని గంటల ముందు పాకిస్థాన్ కు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ దేశం భారత్ నుంచి విడిపోయింద న్నారు. ఆ విభజన సమయంలో కొన్ని లక్షల మందిని ఊచకోత కోశారని, కొన్ని కోట్ల మంది నిరాశ్రయులు య్యారన్నా రు. ఈ నేపథ్యంలోనే దానిపై ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక నిర్ణయం తీసుకున్నా రని, 14వ తేదీని ఇక నుంచి 'విభజన గాయాల బయోత్పాత స్మారక స్మృతి దినంగా గుర్తించనున్నట్లు ప్రధా ని మోదీ ప్రకటిం చారన్నారు. తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఆయన ఈ విషయాన్ని తెలిపార న్నారు. దేశ విభజన వల్ల కలిగిన బాధలను ఎన్నటికీ మరిచిపోలేమని ప్రధాని చెప్పారన్నారు. లక్షలాది మంది మన సోదర సోద రీమణులు చెల్లాచెదురు య్యారని, మతిలేని ద్వేషం, హింస వల్ల వేలాది మంది మరణించారని, వారి కష్టాలు, త్యాగాలకు గుర్తుగా ఆగస్టు 14వ తేదీన విభజన భయా నక స్మృతి దినంగా పాటించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారన్నారు. దేశ విభజన వల్ల ప్రజల్లో సామాజిక విభజనలు వచ్చాయని, సామరస్యం లోపిం చిందని, ఆ విష బీజాలను పారద్రోలేందుకు పార్టిషన్ హారర్స్ రిమెంబ్రెన్స్ డే నిర్వహించాలని మోదీ తెలిపారని, ఈ స్మృతి దినం ఏకత్వ స్ఫూర్తిని నింపాలన్నారు. సామాజిక సామ రస్యం, మానవ సాధికారత మరిం త బలోపేతం కావాలని మోదీ తెలిపారన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ రమణ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సూర్యచంద్ర, హిస్టరీ అధ్యా పకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : బలిజ కులస్థులకు స్మశాన స్థలం కేటాయించాలని ఒంటిమిట్ట మండలానికి చెందిన బలిజ కుల స్థులు ఒంటిమిట్ట తాహసీల్దార్ రమణమ్మకు వినతిపత్రం సమ ర్పించారు. శ్మశాన స్థలం కేటాయింపుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని తాహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కృష్ణయ్య, అంగడాల వెంకటసుబ్బయ్య, నరసయ్య, ఎల్లయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాలయం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒం టిమిట్ట కోదండరామాలయం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించినట్లు టీటీడీ ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు తెలిపారు. ఈ హుండీ ద్వారా 6.86లక్షలు ఆదా యం వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హనుమంత య్య, ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయకుడినే పూజించాలి

విశాలాంధ్ర - బద్వేలు : ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వారి మన బద్వేల్ పరిధిలో ప్రజలకు మట్టితో చేసినటువంటి వినాయకుడిని మాత్రమే పూజించాలి అని మన పర్యావరణం పరి రక్షణ మన బాధ్యత మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలి అని తెలియజేశారు. కళాజాత వారు పాటల ద్వారా మాటల ద్వారా ప్రజలకు చాలా చక్కగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (ఈఈ) శ్రీనివాసులు, (ఏఈ) అనిల్ కుమార్ రెడ్డి ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతర బృందం సభ్యులు రవి వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ల ఏర్పాటుపై తులసిరెడ్డి హర్షం

విశాలాంధ్ర–వేంపల్లె: రాష్ట్రంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఎన్డీయే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అన్నా క్యాంటీన్ల ఏర్పా టు చేయ డంపై మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే సదుద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం హర్షణీ యమన్నారు. కానీ వీటిని నగర పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయ డం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాల న్నారు. కనీసం మండల కేంద్రాలలో,మేజర్ గ్రామ పంచాయతీ లలో నైనా ఏర్పాటు చేయాలని తెలిపారు. గురు కుల పాఠశాలలు చాలా దుస్థితిగా ఉన్నాయి అన్నారు..రాష్ట్రం లో 454 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, అందులో 189 యస్సీ, 80 ఎస్టీ,124 బిసి,61 ఒసి ఉన్నాయన్నారు. 2.27 లక్షల మంది విద్యార్థులు చదువు కుం టున్నారని, 20 వేల మంది సిబ్బంది ఉన్నా రని తెలి పారు. కానీ 3 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవని, 5 నెలలుగా కూరగాయలు, గ్యాస్, పప్పులు, యితర సరుకులు సరఫరా చేసే సరఫరాదారులకు బిల్లులు చెల్లించలేద న్నా రు. వెంటనే సిబ్బందికి పెండింగ్ జీతా లు, సరఫరాదారు లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

MADANAPALLE MUNICIPALITY

Roc No. 553/F1/2015 Dated: 14.08.2024

REQUEST FOR PROPOSAL

The proposals are invited to outsource the work of Animal Birth Control and Anti Rabies Vaccine for Stray dogs in the Madanapalle Municipality area from Animal Welfare Organizations and who can take up and perform sterilization cum anti Rabies Vaccination.

Madanapalle Municipality shall provide logistic and required infrastructure facilities like kennels. Operation theater with equipment. Interested and eligible Animal Welfare Organization may submit their Proposal to the under signed on or before 23.08.2024.

The terms & Conditions. Scope of work any information related can be obtained from the under-signed in the office working hours on or before 23.08.2024.

Commissioner,
Madanapalle Municipality.

నేత్ర సేకరణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో నేత్ర సేకరణ కేంద్రం ఏర్పాటుకు ప్రభు త్వం ఆమోదం తెలిపినట్లు సేవాసమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆ మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆమోదం తెలిపిందన్నారు. కడప లోని అంధత్వ నివారణ సంస్థ కార్యాలయంలో జిల్లా అంధత్వ నివారణ అధికారిణి డాక్టర్ సునీత చేతులమీదుగా ఆమోదం ఆ మోదం పత్రాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ లకు అందజేశారు. నేటి నుండి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర సేకరణ నిర్వహించడం జరుగుతుంది అని స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత మాట్లాడుతూ నేత్ర దానం పై ప్రజల్లో అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించి తద్వారా నేత్ర సేకరణను విస్తృతం చేయాలని ఆమె సూచించినట్లు రాజు వెల్లడించారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- తొండూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కో ఆప్షన్ మెంబర్ పల్లె ప్రకాష్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు ప్రసాద్,తహసీల్దార్ రామచంద్రుడు పాల్గొని పలు అంశాల పై వివరించారు. సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. సమావేశంలో తెలిపిన సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయి అని అధికారులను అడిగారు. గత సమావేశంలో సమస్యలు ఏవో అధికారులను అడిగి తెలుసుకుని ఎన్ని పరిష్కారమయ్యాయి అన్నది. తర్వాత తెలపడం జరుగుతుం దని తెలుతామన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలను వివరిం చారు.

సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : నవభారత్ పెర్లీవైజ ల్స్ సేంద్రీయ వ్యవ సాయం ఎరువులపై మండల ప్రజలకు గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నవభారత్, పెర్లీవైజల్స్ సేంద్రీయ కంపెనీ సిబ్బంది ప్రజలకు పంట రైతులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్ణయించారు. వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువుల ముద్దు వ్యవసాయ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ వెంకటకృష్ణ, వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువులు ప్రజలకు నమ్మకం రైతులకు దిగుబడిపై తక్కువ ధరలతో నాణ్యమైన ఎరువులు నవభారత్ పెర్లివైజల్స్ కంపెనీ సేంద్రియ ఎరువులు పైన నమ్మకం రైతులకు ఉంచుకోవాలన్నారు. మీకు నాణ్యమైన ఎరువులు పంటకు దిగుబడికి తక్కువ ధరకే లభించే ఎరువులు నవభారత్ పెర్లీవైజల్స్ సేంద్రీయ వ్యవసాయం మీద రైతులు ఆధారపడి ఉన్నా రని నమ్మకంకలిగి ఉండాలని సూచనలను వారికి సూచించారు.

దొంగలంటూ అమాయకులపై దాడి

విశాలాంధ్ర -ఖాజీపేట : మండల పరిధిలోని గ్రామాలలో దొంగతనాలకు పాల్పడ్డారని కొంతమంది అమాయకులపై గ్రా మస్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతోపాటు పోలీసులకు సైతం అప్పగించిన ఘటన ఖాజీపేట లో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుంకేసుల యానాది కాలనీకి చెందిన ఐదుగురు యానాదులు మంగళవారం రాత్రి తుడుములదిన్నె గ్రామ పొలాల్లో పిల్లులను పట్టుకునేందుకు వెళ్లారు. అయితే గత నెలరోజులుగా వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ మోటార్లు చోరీకి గురవుతుండటంతో పొలాల వద్ద కాపలా ఉన్న రైతులు యానాదులను దొంగలుగా భావించి పట్టుకుని వారిపై దాడి చేశారు. తాము దొంగలము కాదని చెప్పినా వారిపై దాడి చేసి వారిని పోలీసులకు అప్పగించడంతో విచారణ చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు వారు దొంగలు కాదని నిర్ధారించా రు. అనుమానితులలో ఇద్దరు యువకు లు గతంలో చాపాడు మండల కేంద్రంలో గల ఓ కల్యాణ మండపంలో పనిచేసే సమయంలో పెళ్లిళ్లకు వచ్చిన మహిళలు బంగారు వస్తువులు పోగొట్టుకున్న వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించిన రికార్డు కూడా ఉందని అనుమానితులకు వ్యవసాయ మోటార్ల చోరీలకు ఎలాంటి సంబంధం లేదని ఖాజీపేట ఇన్చార్జి ఎస్సై ఘనమద్దిలేటి తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయాలతో రైతులకు లబ్ధి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభు త్వం వ్యవసాయ రంగానికి సంబం దించి తీసుకుంటున్న నిర్ణయాలు రైతులకు లబ్ధి చేకూరుతోందని స్థానిక కూటమి నాయకులు సిరిగి రెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, వీరి వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్థానిక కార్యాల యంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించి బకా యి సొమ్మును తాజాగా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం హర్షనీయ మన్నారు. తాజాగా ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అయ్యేలా చూడాలని నిర్ణయిం చడం వ్యవసాయ రంగంపై కూటమి ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధిని ప్రతిబింబి స్తోందని వారు అన్నారు. అలాగే 50శాతం సబ్సిడీతో రైతులకు టార్పాలిన్ల పంపిణీ, ప్రతి కౌలు రైతుకు గుర్తింపుకార్డులు జారీ చేయాలని నిర్ణయిం చడం రైతులకు ఊతం ఇచ్చే అంశమని వారు అన్నా రు. ఎర్రగుంట్ల మండలంలో స్థానిక ఎమ్మెల్యే చదిపి రాళ్ల ఆదినారా యణరెడ్డి నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సారధ్యంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని వారు గుర్తుచేశారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో బుధవారం ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని కూటమి పార్టీల నేతలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘనం గా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకల సందర్భం గా బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి నాలుగు రోడ్ల కూడలి, గాంధీరోడ్డు, అమ్మ వారిశాలవీధి, గాండ్ల వీధి, సాయిబాబు ఆలయం, కడప రోడ్డు మీదుగా జాతీయ జెండాలను చేత పట్టుకుని ర్యాలీగా ముందుకెళ్లారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుభసందర్భంగా ప్రతి ఒక్కరిలో జాతీయభావం, ఐక్యత, సమానత్వం చాటుతూ ఈ ర్యాలీ కొనసాగింది. ప్రతి భారతీ యుడు జాతీయ పతాకా న్ని ఎగురవేయడానికి ప్రోత్సాహించడం ద్వారా వారిలో దేశభక్తి, జాతీయ భావం, స్ఫూర్తిని పెంపో దించడం కోసం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ ర్యాలీ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు శశిభూషణ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి, వీరభద్ర, వేమా కుమార్, అల్లాబకష్, ఫయాజ్, సయ్యద్ పీరా, మస్తాన్, డక్కారమేష్, మడక శ్రీను, సుష్మా, గాలి హరిప్రసాద్, సునీల్, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలపై సమావేశం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని 14 గ్రామ సచివాలయాలలో పంచా యతీ అభివృద్ధి ప్రణాళికలపై గత రెండు రోజులుగా జరుగు తున్న సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం తో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వీరనారా యణ రెడ్డి మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో మండల ప్రత్యేక అధికారి నర్సింహారెడ్డి తో కలిసి శిక్షణ ట్రైనింగ్ అధికారి ఆమోస్ తో సమావేశాలను నిర్ణయించారు. ఈ సమావేశానికి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులతో పంచాయతీ ప్రణాళిక అభివృద్ధిపై పలు అంశాలను పై చర్చించారు. అందు లో భాగంగానే వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న చెత్తాచెదారని ఊరు బయటకు తరలించే విధంగా పంచాయతీ కార్మికులు పనిచేయడం వారి తక్కువ వేతనాలు జీతాలు కూడా సరిగా రాకపోవడం చాలా వేతనాలతో పని చేస్తున్నారని వారిని ప్రభు త్వం గుర్తించి వేతనాల అందే విధంగా చూడాలని గ్రామీణ ప్రాంతాలలో చెత్తను తరలించడం విష యంలో కృషి చేస్తున్నార న్నారు ముఖ్యంగా కార్యదర్శులు చెత్తాచెదారని డస్ట్ పిన్ని ల ద్వారా వేయించి ఊరు బయటకు తరలించే దేశంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని చిన్న చిన్న అంగళ్ళ వద్ద గలిచేస్తూ చెత్త చెదరని రోడ్లపై వేస్తున్నారని వారికి నోటీసులు జారీ చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమం ఈరోజుతో ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి మల్లికార్జున, ఈవోపిఆర్డి జాన్ కెనాడి పంచాయతీ కార్యదర్శుల సర్పంచులు పాల్గొన్నారు.

వైవియూలో మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప, రోటరీ క్లబ్, సహకారంతో బుధవారం వైవీయూలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విస్తృత స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, రోటరీ క్లబ్ చైర్మన్ సాదు గోపాలకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి అందించాలని కోరారు. క్లబ్ చైర్మన్ సాధు గోపాలకృష్ణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సమాజానికి అందిస్తున్న సేవలను వివరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి, (డయాబెటిస్) , డా.ఎ.వంశీధర్ (కార్డియాలజిస్ట్), డా.ఎ.విద్యాధర్, (నేత్ర వైద్యుడు), డా. ఎం.డి. ఫర్హానుద్దీన్ (డెంటిస్ట్), వైవియు హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి లు వైద్య సేవలు అందించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానా చార్యులు పుత్తా పద్మ, ప్రజాసంబంధాల విభాగం సంచాలకులు ఎస్.వి.సుబ్బారెడ్డి, దూరవిద్య ఉప సంచాలకులు డా.శ్రీధర్ బాబు, రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు సుధీర్రెడ్డి, కార్యదర్శి నందిరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, పల్స్ పోలియో చైర్మన్ రెడ్డయ్య, కోచైర్మన్ తాజుద్దీన్, వైవీయూ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

తొండూరు స్టేషన్ ఎస్ఐగా పెద్ద ఓబన్న

విశాలాంధ్ర- తొండూరు: తొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పెద్ద ఓబన్న నియమితుల య్యారు. ఆ మేరకు ఆయన బుధ వారం బాధ్యతలను చేప ట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ లక్ష్మీనారాయణ కడప విఆర్ కు బదిలీయ్యారు. పెద్ద ఓబన్న సిద్దవటం నుంచి తొండూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని శాంతిభద్రతలు పరి రక్షణకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ,ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ స్థంభం పునరుద్దరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి దొండపాడు రస్తాలోని పుష్పగిరి మాన్యంలో విరిగిన విద్యుత్ స్థంభాన్ని తొలగించి మరొకటి ఏర్పాటు చేశారు. స్థానిక జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ అభ్యర్థన మేరకు విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే స్థంభాన్ని పునరుద్దరిం చారు. ఆ ప్రాంత ప్రజలు అధికారులకు, జగదీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చమర్తిని కలిసిన మన్నూరు సీఐ

విశాలాంధ్ర - రాజంపేట: నూతనంగా ఇటీవల బాధ్యత లు స్వీకరించిన మన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజనే యులు బుధవారం రాజంపేట టిడిపి పార్లమెంటు కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి సాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించాలని,అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చమర్తి జగన్మోహన్ రాజు సిఐకి సూచించారు.

16న సామూహిక వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రి అయిన ఒంటిమిట్ట కోదండరామాలయంలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం శ్రావణమాస సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఉప కార్యనిర్వాహణ అధికారి రమేష్‌బాబు తెలిపారు. ఉదయం 8 గంటలకు పోతన భాగవతంలో లక్ష్మీదేవి ఆవిర్భావంపై సొట్టు సాంబమూర్తి ప్రవచనం ఉంటుందన్నారు. వరలక్ష్మీ వైభవం గురించి హయ్యా గ్రీవాచా ర్యులు ప్రవచనం ఉంటుందన్నారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జీవిత చరిత్ర ఆయుధం పట్టని యోధుడు పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డులోని కొవ్వూరు గ్రాండ్ నందు బుధవారం డాక్టర్ ఎంవీఆర్ తెలుగులో రచించిన డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జీవిత చరిత్ర ఆయుధం పట్టని యోధుడు పుస్తకాన్ని కట్టా చంద్రహాస్ ఆంగ్లానువాదం చేసిన ఏ వారియర్ విఠౌట్ ఏ స్వార్డ్ పుస్తకాన్ని చికాగో సాహితీ మిత్రులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత హిందీ ఆచార్యులు డాక్టర్ జె.యల్.రెడ్డి, అడ్వకేట్ ఆసం మల్లికార్జున రెడ్డి, ప్రముఖ కథా రచయిత అండ్ అడ్వకేట్ యన్.దాదాహయాత్, అడ్వకేట్, కడప మాజీ మున్సిపల్ ఛైర్మన్ యస్.హరీంద్ర నాథ్, రాయలసీమ ఉద్యమ నాయకులు దేవగుడి చంద్రమౌళీశ్వర రెడ్డి, ప్రముఖ కథారచయిత, పాత్రికేయులు పాలగిరి విశ్వప్రసాద్ రెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ వై.వి సుబ్బారెడ్డి, ప్రసిద్ధ కథకులు, నవలా రచయిత సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గత నాలుగు రోజుల నుండి ప్రొద్దుటూరు వైవీఎస్ మున్సిపల్ హైస్కూల్లో రోజుకు 250మంది చొప్పున నాలుగు రోజులలో 1060మందికి పరీక్షలు చేస్తే 138 మంది పిల్లలకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వారందరికి కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచితంగా కళ్ల అద్దాలు ఇస్తామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి మందులు కూడ ఇవ్వడం జరిగింది. స్కూల్ గోయింగ్ చిల్డ్రన్స్‌లో రూరల్‌లో 3 నుండి 4శాతం, పట్టణము 7నుండి 8శాతం వరకు దృష్టి లోపం ఉంటుంది. అలాంటిది ఈ వైవీఎస్ స్కూల్ 13.8 ఉంది, ఈ విధంగా చూస్తే ఇంకా ప్రైవేట్ స్కూల్‌లలో ఇంకా ఎక్కువగా ఉంటుంది. 6 నెలల పిల్లల నుండి 15సంవత్సరం పిల్లలకు పేరెంట్స్ మొబైల్ ఫోన్స్ ఇవ్వడం వలన, ఆ పిల్లలు అడిక్ట్ అయిపోయి ఈ చిన్న స్క్రీన్ చూసి చూసి దృష్టిని కోల్పోతున్నారు అన్నారు. గత 5సంవత్సరాలలో కంటి వెలుగు మరియు ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్స్ ద్వారా కొన్ని లక్షలు మందికి పరీక్షలు చేసి కంటి అద్దాలు, వృద్ధులకు కంటి ఆపరేషన్‌లు, మధ్య వయస్సు వాళ్లకి అద్దాలు, చిన్న పిల్లలకు అద్దాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లు తులసీ, పుష్పకుమారితో పాటు హెడ్‌మాస్టర్ నాగార్జున రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంబేపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి తాసిల్దారుగా వెంకటేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఏ సెక్షన్ లో పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా సంబేపల్లి తాసిల్దారుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై దృష్టి పెడతానన్నారు. మండలంలోని భూ సమస్యలపై అర్జీలు ఇచ్చిన తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

రాయచోటిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి) మంత్రి కి తమ సమస్యలు తెలియజేసేందుకు ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చారు.

ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన మంత్రి : జిల్లాలో పంటలు సాగుచేసిన ప్రతి రైతు తప్పకుండా ఈ-పంట నమోదు చేసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలం, సిబ్యాల గ్రామం, అనుంపల్లిలో ఖరీఫ్-2024 ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేస్తుంటారని అనివార్య కారణాలవల్ల పంట నష్టం జరిగితే ప్రభుత్వం నుంచి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. కావున పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే ప్రభుత్వ ఆర్థిక సహాయం అందవన్నారు.

కాలనీకి నీటి సమస్య పరిష్కరించిన మంత్రి : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి మండలం, సిబ్యాల గ్రామంలోని హౌసింగ్ కాలనీకి గతంలో ఉన్న బోరుకు నూతన మోటర్ బిగించి హౌసింగ్ కాలనీకి స్విచ్ ఆన్ చేసి నీరు వదిలారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకతలు చేపట్టడం జరుగుతుందన్నారు. నీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే దాదాపు 18 నూతన బోర్లు వేయడం జరిగిందని నేడు సిబ్యాల గ్రామంలో మరొక నూతన బోరు వేయడం జరుగుతోందన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పట్టణంలో నీటి సమస్య పరిష్కరించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో : రాయచోటి మండల పరిధిలోని మోపాలకుంట గ్రామంలో నిర్మించిన ఎర్రపురెడ్డి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై పలువురు ప్రజలు మంత్రివర్యులకు వినతి పత్రాలు సమర్పించారు సమస్యలపై మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

ఇళ్ల స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి పత్రం : రాయచోటి పట్టణం చుట్టుపక్కల ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఇళ్ల పట్టాలుగా పొంది అమ్ముకుంటున్నారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. రాయచోటి చుట్టుపక్కల వందల సంఖ్యలో అనర్హులు రాజకీయ నాయకులు పలుకుబడి కలిగిన కార్యకర్తలు ఇళ్ల పట్టాలు పొంది చాలామంది అమ్ముకుంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏజీ గార్డెన్ బిబిలిగుట్ట జగనన్న కాలనీ ఇందిరమ్మ కాలనీ శిబకతుల్లా కాలనీలలో విచ్చలవిడిగా ఇళ్ల స్థలాలు చేతులు మారాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు కూడా అర్హులకు పట్టా ఇవ్వాలంటే ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరిగిన ఇవ్వడం లేదని అయితే రాజకీయ పలుకుబడి మరియు అధికారులకు మామూళ్లు ముట్ట చెప్పితే వెంటనే ఇంటి పట్టా ఇస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు వీటన్నిటిపై సమగ్రమైన దర్యాప్తు చేయించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని విశ్వనాథ కోరారు.

అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) చమర్తి జగన్ మోహన్ రాజు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన బుధవారం గ్రామంలో పర్యటిం చారు. ఆయనకు ముంపు బాధితులు తమ సమస్యలను ఏకర వు పెట్టారు. మేము అత్యాశకు నిర్లక్ష్యానికి మునిగి మూడేళ్లు అవుతున్న ఇప్పటికీ కనీస వసతులు కల్పించలేదని అంధకారంలోనే విషపురుగులతో కాలం వెళ్లదిస్తున్నామని వైసిపి నమ్మించి ముంచిందని కనీసం టిడిపి ప్రభుత్వంలో ఆయన తమ బ్రతుకులకు భరోసా కల్పించాలని వారు కోరారు.అత్యాశకు పోయి అమాయకుల జీవితాలను అన్నమయ్య ప్రాజెక్టు లో ముంచిన ఘనత వైసిపి కే దక్కుతుందని జగన్ మోహన్ రాజు అన్నారు.

వైసీపీకి ముంచడం తప్ప నిలబెట్టడం తెలియదని, అందుకే మూడేళ్లు అవుతున్న ముంపు బాధితుల జీవితాలలో వెలుగులు లేవని జగన్ మోహన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు బాధితుల సమస్యలు విన్నా ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రాజు మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వైకాపా వాళ్లు అమాయకులను ముంచితే చంద్రబాబు సారథ్యంలోని టిడిపి ప్రభుత్వం వారి జీవితాలలో వెలుగులు నింపుతుందని ఇప్పటికే మూడేళ్లుగా ప్రజలకు టిడిపి అండగా ఉందని ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉంది కాబట్టి ములుగు పార్టీ లాగా కాకుండా ముంపు బాధితుల జీవితాలలో వెలుగులు నింపుతామని ఆయన హామీ ఇచ్చారు.

తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు ఆదేశించిన చమర్తి: మూడేళ్లుగా ముంపు బాధితులకు విద్యుత్ లేక ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ అరుణాచలం,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,రామారావు,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనుచరుడు రఘునాథను పరామర్శించిన: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తిరుపతిలో అనారోగ్యంతో బాధపడుతూ గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నమండెం మండలం,కొత్తపల్లి గ్రామం రోడ్డు మీద కురువ పల్లెకు చెందిన తన అనుచరుడు రఘునాథను పరామర్శించి.. ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి త్వరగా త్వరగా కోలుకొని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలుసా ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్త లు వెళ్లి రఘునాథను పరామర్శించారు.

హౌసింగ్‌లో అక్రమాలు జరుగలేదనడం అవివేకం: టిడిపి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీ హౌసింగ్ లో వైఎస్ఆర్‌పి నాయకులు అవినీతి జరగలేదు అని చెప్పడం అవివేకమని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శి కార్యదర్శి బొజ్జా మైసరా రెడ్డి పేర్కొన్నారు పులివెందులలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పులను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిజమైన అర్హులు నటువంటి వారికి మాత్రమే హౌసింగ్ పట్టాలు ఇవ్వాలని వారు కోరడమైనది గత ప్రభుత్వం పులివెందుల మున్సిపాలిటీ జగనన్న కాలనీలో 8000 గృహాలు మంజూరు చేయడం జరిగింది ఏ ప్రాతిపదికన మంజూరు చేశారు అర్థం కావడం లేదు పులివెందుల మున్సిపాలిటీలో ప్రభుత్వం తరపున ఇండ్లు మంజూరు కావాలంటే ఒకే ఒక నిబంధన వర్తిస్తుంది వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు కడప జిల్లాలో రేషన్ కార్డు అడ్రస్సు ఎక్కడ ఉన్నా పులివెందుల మున్సిపాలిటీలో ఇల్లు మంజూరు అవుతుంది ఎందుకంటే ప్రభుత్వ వ్యవస్థలు కొంతమంది వ్యక్తుల చేతిలోకి పోయినప్పుడు ఆ వ్యవస్థలలో అవినీతి అవినీతి ఎక్కువ అవుతుంది అనడానికి పులివెందుల నియోజకవర్గం లోని హౌసింగ్ కాలనీలో జరిగినటువంటి అవినీతి ఉదాహరణగా చెప్పవచ్చు 2400 మంది అనర్హులుగా ఉండడం వారందరికీ వైయస్సార్సీపి నాయకులు మేము అండగా ఉంటాం అనడం చాలా విడ్డూరంగా ఉంది ఎవరైతే తప్పు చేశారో వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుంది అని చెప్పడం ఎంతవరకు సమంజసం గుమ్మడి కాయలు దొంగ ఎవరు అంటే భుజాలు తడుపుకున్నట్లుంది పాడ నిధుల ద్వారా కాంట్రాక్టర్లు బాగుపడ్డారు తప్పితే ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదు పులివెందుల నడి ఒడ్డున ఉన్నటువంటి శ్రీరామ హాల్ దగ్గర నుండి వెంకటేశ్వర స్వామిగుడి మెయిన్ వరకు ఆ బజారులో చిన్నపాటి వర్షానికి కూడా పెద్ద వంక తలపిస్తుంది అండర్ డ్రైనేజ్ ఫైల్ అయిందని చెప్పి ఒక 300 మీటర్ల అండర్ డ్రైనేజీ ని పనులు చేయడానికి పోలవరం ప్రాజెక్టును తలపించేలా సంవత్సరాలు పట్టింది ఇప్పటికీ ఆ సమస్య తీరలేదు అదేవిధంగా మున్సిపాలిటీ అభివృద్ధి చెందింది అంటున్నారు అభివృద్ధి చెంది ఉంటే మున్సిపాలిటీకి ఆదికం ఎక్కువ రావాలి 20 కోట్ల పైగా కరెంటు బిల్లు కట్టలేని దుస్థితిలో పులివెందుల మున్సిపాలిటీ ఉందంటే గత ఐదు సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో అర్థమైతాంది. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి జరిగి ఉంటే 2019లో వచ్చినటువంటి ఓట్ల కంటే 2024లో 30 వేల ఓట్ల మెజారిటీ ఎందుకు తగ్గుతుందని ఆయన ప్రశ్నించడం జరిగింది వైయస్ఆర్సీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ప్రాతినిత్యం ఊహిస్తున్నటువంటి నియోజకవర్గం లో పేదవాడు పేదవాడులా ధనికుడు మరీ ధనికుడయ్యే విధంగా పరిపాలన కొనసాగించారు తప్ప పేదవాడు తన సొంత కాళ్ళ మీద నిలబడే విధంగా ఏనాడు వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రోత్సహించలేదని సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి తన సొంత నియోజకవర్గంలో నిరుద్యోగస్తులకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఒక పరిశ్రమను కూడా తీసుకురాలేకపోవడం జరిగిందని పులివెందుల నియోజకవర్గం లో వైయస్సార్సీపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి జరిగిందని ప్రెస్ మీట్ లు పెట్టడం చాలా విరుద్ధంగా ఉందని అన్నారు కౌన్సిల్ సమావేశం ఎందుకు వాయిదా వేశారు అందరికీ తెలుసునని గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో వైయస్సార్సీపి నాయకులు అండదండలతో అధికార దుర్వినియోగం చేసినటువంటి అధికారులకు కూడా శిక్ష తప్పదని అన్నారు

ఎంచుకున్న రంగంలో రాణించేందుకు కృషి చేయాలి

పోలీసు కుటుంబాల విద్యార్థులకు టెన్త్, ఇంటర్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-కడప : పోలీస్ కుటుంబాల పిల్లలు బాగా చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసుల మరియు హోమ్ గార్డ్స్ కుటుంబాలకు చెందిన 59 మంది పిల్లలకు విద్యలో ప్రతిభ కనబరచి టెన్త్, ఇంటర్ లో 90 శాతం పైబడి మార్కులు సాధించిన వారికి మెరిట్ స్కాలర్ షిప్ లను, ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్.పి గారు అందచేసి అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ భవిష్యత్తులో మనసుకు నచ్చిన, మీరు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. జీవితంలో ఇంటర్ మీడియట్ దశ చాలా కీలకమైనదని, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగడం ఛాలెంజ్ లాంటిదని ఎస్పీ పేర్కొన్నారు. తల్లిదండ్రులు అహర్నిశలు శ్రమించి, త్యాగాలు చేసి చదివిస్తున్నారని మనసులో ఉంచుకుని, అడ్డంకులను అధిగమించి లక్ష్యాలను సాధించే దిశగా శ్రమించాలని సూచించారు. పోలీస్ కుటుంబాలకు చెందిన వారు ఐఐటి, ఎన్ఐటి లలో విద్యను అభ్యసించి పలువురు అత్యున్నత స్థాయిలో ఉండటం సంతోషంగా ఉందని, పలువురు ఆల్ ఇండియా సర్వీస్ అధికారులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఒత్తిడిని దరిచేరనీయవద్దని, సమస్యలు వస్తే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పంచుకోవాలని, వారు సమస్యలు పరిష్కారమయ్యేలా తగిన సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. సమావేశంలో అదనపుఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, అదనపు ఎస్పీ ఏ.ఆర్ ఎస్.ఎస్.వి కృష్ణారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యు. వెంకటకుమార్, ఆర్.ఐ టైటస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మరియు పోలీస్, హోమ్ గార్డ్స్ కుటుంబాల చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కొండాపురం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గం ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామాలలో సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కొండాపురంలో గతంలో రైళ్లు నిలిచేవని కోవిడ్ కారణంగా రైళ్లు నిలుపుదల రద్దు చేశారు. దీనితో ఈ ప్రాంత ప్రజలు హైదరాబాద్, చెన్నై, ముంబై లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున రైళ్లు నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెలలోనే పెన్షన్ల మొత్తం 4నెలలకు పెంచడం జరిగిందని, అన్నాక్యాంటీన్ల ప్రారంభనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర – సంబేపల్లి : మండల నూతన ఎమ్మార్వో గావస్ .వెంకటేశ్వర్లు బుధవారం భాధ్యతలు స్వీకరించారు గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో విధులు నిర్వహించేవారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబేపల్లి మండల ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించారు.ఇందులో భాగంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోకు పలువురు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విధుల్లో అలసత్వం లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలున్నా సిబ్బందితో కలిసి సమన్వయంతో ప్రజా సమస్యలు,రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యులు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు వాస్తవ్యులు కువైట్లో ఉంటున్న తల్లిదండ్రులు బలగం రమేష్, కుమారిల కుమారుడు బలగం వినయ్ కార్తీక్ 5వ జన్మదినం పురస్కరిం చుకొని ప్రొద్దుటూరు పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే మరోచోట అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి మరియు కౌన్సిలర్ అనిల్ గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు ప్రొద్దుటూరు పట్టణ వాసుల ఆశీస్సులు పొందుతున్నారు అని కొనిఆడారు. వ్యవస్థాపకులు పెరుగు ప్రభాకర్‌యాదవ్, నువ్వుల మురళీ, పెంచల్, చింత రాజేష్, చింత సుజాత, తిరుమణి, శ్రీను పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ - డా. అంబేద్కర్ విద్యాజ్యోతి

స్కాలర్షిప్ ప్రదానోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కెనరా బ్యాంక్ – 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా.. కెనరా బ్యాంక్ – డా. అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ ప్రదానోత్సవం పథకం ద్వారా.. 5, 6, 7, 8, 9 మరియు 10వ తరగతుల్లో ప్రతిభ కనపరిచిన ఎస్సి, ఎస్టీ విద్యార్థినిలకు స్కాలర్ షిప్ అందివ్వడం జరిగింది. ఈ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ కడప ప్రాంతీయ కారలయం పరిధిలోని శాఖల ద్వారా 294 మంది ఎస్సి, ఎస్టీ విద్యార్థినిలకు రూ.11,76,000/- లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన చెక్కును కెనరా బ్యాంకు కడప ప్రాంతీయ కార్యాలయ అధికారి మురళీ మోహన్.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వారికి ఆయన క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ వారు దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరిపే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రమేష్, ఎల్డిఎం జి.జనార్దనం తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఎర్రకోటకు

రైల్వే కోడూరు ముస్లిం దంపతులకు ఆహ్వానం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ఆగస్టు 15 న ఢిల్లీ ఎర్రకోట లో జరిగే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలోని శెట్టిగుంట గ్రామానికి చెందిన ముస్లిం దంపతులు షేక్ అలియ,అల్లాబకాష్ లకు కేంద్ర ప్రభుత్వం నుండి ఢిల్లీ కి ఆహ్వానం లభించిందని జిల్లా ప్రణాళిక విభాగం కో ఆర్డినేటర్ సి చిన్నయ్య తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం ఆవాస్ యోజన పిఎంఏవై గ్రామీణ పథకంలో భాగంగా ఇల్లును భాగా నిర్మించుకున్నారు. అ ఇంటిని కేంద్ర ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహ్వానం పంపించారన్నారు. ముస్లిం దంపతులకు ఢిల్లీలోని నీతి అయోగ్ సంస్థ పర్యవేక్షణలో అన్ని వసతులు కల్పిస్తారని ఎంపిడిఓ జాషువా,హెసింగ్ ఎఇ కె మురళీకృష్ణ పాత్రికేయులకు తెలిపారు.

డ్రం సీడర్ పద్ధతిలో వరి నాటే విధానంపై అవగాహన

మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -కడప : కడప మండలం పాలంపల్లె గ్రామం నందు డ్రం సీడర్ పద్ధతిలో వరి నాటే విధానంను రమణమూర్తి అనే రైతు పొలంలో పరిశీలిం చడం జరిగింది.ఈ డ్రమ్ సీడర్ పద్ధతిలో కూలీల అవసరం లేకుం డా ఒక మనిషి రోజుకు 2 - 3 ఎకరాలు విత్తుకోనవచ్చు. ఒక ఎకరాకు 8 -10 కేజీల విత్తనం సరిపోతుంది. నారుమడి పెంచుకోవలసిన అవసరం లేదు. నేరుగా విత్తనములను మండి కట్టి విత్తుకొనవచ్చును. దీనివలన ఎకరనకు నాలుగు నుంచి ఐదువేల రూపాయలు ఖర్చు తగ్గుతుంది. పంట కూడా పది రోజులు ముందుగానే కోతకు వస్తుంది దిగుబడి కూడా మూడు నుంచి నాలుగు బస్తాలు అధికంగా వస్తుంది. అదేవిధంగా వరిని గోర్రుతు నాటిన పొలంలో కూడా వ్యవసాయ అధికా రులు పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్వీ. సురేష్ కుమార్ రెడ్డి ,ఏఈఓలు మెహరాజ్, పావనిమరియు రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: మండలం అనంతరాజు పేట గ్రామపంచాయతీ పరిధిలోని వై కోట క్రాస్ రోడ్డు వద్ద బుధవారం మధ్యాహ్నం 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై వెలుతున్న రెండు మోటర్ బైక్ లను ఒంగోలు ఏరియాకు చెందిన ట్రాలీ లారీ అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో వెంకట సుబ్బయ్య(45), సిద్దేశ్వర(40)ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.బుధవారం మధ్యాహ్నం మంగంపేట అగ్రహారం కు చెందిన వెంకటసుబ్బయ్య, సిద్దేశ్వర ఇద్దరు మంగంపేట నుండి కోడూరు కు మోటర్ బైక్ మీద వస్తుండగా ఎదురుగా కోడూరు వైపు నుండి కడప వైపు అతివేగంగా వెలుతున్న ట్రాలీ లారీ వైకోట క్రాస్ రోడ్డు వద్దకు రాగానే రెండు మోటర్ బైక్ లను ఢీకొని ఆగకుండా వెళ్లి పోయిన లారీ ని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు.పోష్టు మార్టం నిమిత్తం మృతదేహాలను కోడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2వ రోజు స్టాఫ్ నర్స్ నియామకాల

కౌన్సిలింగ్ ప్రశాంతం

రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు

విశాలాంధ్ర -కడప : కడప వైద్య, ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో బుధవారం ఆ శాఖ ఆర్డీ కార్యాలయంలో నిర్వహించిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ల 5 వ విడత నియామకాల కౌన్సిలింగ్ ప్రశాంతంగా సాగింది. 5వ విడత కౌన్సెలింగ్ 2 వ రోజు సంబంధించి ఆ శాఖ సిబ్బంది పక్కాగా నియామకాలను చేపట్టారు.ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను స్వయాన పరిశీలించారు.స్వయాన రీజనల్ డైరెక్టర్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం గమనార్హం. కాగా రెండవ రోజు 50 మంది స్టాఫ్ నర్సులులకు గాను కౌన్సిలింగ్లో 41 మంది హాజర య్యారు. అనంతరం ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ 3వ రోజు గురువారం కూడా జరగనుంది.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం:ఆర్డీ

కౌన్సిలింగ్ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఐదవ విడత కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ రీజనల్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన పులివెందుల, మదనపల్లి,ఆదోని మెడికల్ కాలేజ్ లలో నియమించ నున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవ త్సలం, ఆఫీసు సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వై. అతావుల్లా వి.సి .బతనయ్య, రవికుమార్ ,ఏ ఎస్ ఓ కరుణాకర్,ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొరిగెనూరులో ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర – జమ్మలమడుగు : మండల పరిధిలోని గొరిగెనూరు గ్రామంలో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పశువుల గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్య నిర్వహణ అధికారి రమేష్ అన్నారు. ఈ శిబిరంలో 35 రకాల పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధులు, 10 చూటి పరీక్షల్లో నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీధర్ రెడ్డి, పశు వైద్యాధికారులు దస్తగిరమ్మ, జాన్ సుధాకర్, రాఘవేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఏపిపి నూతన లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్, పూలె ఆలోచన విధానంతో ఆంధ్రప్రదేశ్ మాల మహా నాడు ఏపిపి నూతన లోగోను మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కానాల రంగన్న (కారేం శివాజీ వర్గం)ఆవిష్కరణ చేశారు. అనంతరం మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి మురలీ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మా బ్రతుకులు మారాయని, ఆర్థిక ఉద్యోగ రాజకీయాల్లో సమానంగా రాణించగలుగుతున్నామన్నారు. పూర్వం మా పెద్దలు మూతికి ముంతా ముడ్డికి తాటాకు కట్టుకొని తిరిగే పరిస్థితి ఏర్పడేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాటి రాజకీయ పాలకులు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం ఎస్సీలో ఉన్న అన్నదమ్ములను విడగొట్టు పాలించు లాగా చేస్తున్నారని ఆయన తెలిపారు. అని రంగాల్లో రాణించి రాజకీయంగా ఎదుగుతారనే భయంతో, ఈరోజు ఎస్సీలో ఉన్న అన్నదమ్ముల్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాలకులు విడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలా జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఏపిపి ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి తెరలేపి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ జి. అగస్టిన్ రాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్. అరుణ్, ఎన్. అగస్టిన్ రాజు యు.సురేష్, ఎం. నారాయణ బళ్లారాం జాన్, కుమార్, ఎస్.అబ్రాహాము ఉమేష్, ఓబులేసు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కానాల సామెల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై అత్యాచారానికి జూనియర్ డాక్టర్స్ నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని జూనియర్ వైద్యులు నినదించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా సంఘటనను నిరసిస్తూ కడపలోని రిమ్స్‌కు చెందిన జూనియర్ వైద్యులు నగరంలో ప్రదర్శన నిర్వహించి కోటిరెడ్డిసర్కిల్‌లో మానవహారం నిర్మించి తమ నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు అమలు చేయాలని, కోల్‌కతా సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులు ఖదీర్,నిఖిల్‌తోపాటు పలువురు జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలను కలిసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం నందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించాలని, కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసుల నుంచి విముక్తి కలిగించాలని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు అవినీతి, అరాచక పాలనపై విచారణ చేయాలని వంటి విషయాలపై లేఖ ఇచ్చారు. అనంతరం ప్రొద్దుటూరులో ప్రస్తుత పరిస్థితులపై కలిసి చర్చించారు. అదే విధంగా అమరావతిలోని ఆంధ్రప్రదేష్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రను ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిశారు.

వెల్లాలలో స్వామి ఆలయం పున: నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెల్లాల సంజీవరాయ స్వామి దేవస్థానంలో స్వామి వారి ఆలయం పున: నిర్మాణానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆలయ నిర్మాణం గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. మ్యాప్‌ను చూసి నిర్మాణంను త్వరగా పూర్తిగా చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాన్ని నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీనాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే: వెల్లాల గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సందర్శించారు. అనంతరం కాసేపు అక్కడి వారితో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రాజుపాళెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ వారు నివసించే ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లోని చెత్తను కాలువలలో రోడ్ల పైన వేయకూడదని కమిషనర్ వై.ఓ. నందన్ అన్నారు బుధవారం మార్నింగ్ విసిట్ లో భాగంగా స్టార్మ్ వాటర్ డ్రైన్, అక్కాయపల్లి పార్క్, టాయిలెట్స్, గాంధీ పార్క్, ఎర్ర ముక్కపల్లి జంక్షన్, గాంధీ ప్లాజా, భగత్ సింగ్ పార్క్ ఈట్ స్ట్రీట్‌లను సందర్శించారు. కోటిరెడ్డి సర్కిల్ నుండి బుగ్గవంక వరకు ఏర్పాటు చేసినటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించి డ్రైన్ ఇరువైపులా మట్టిని ఫిల్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి టీ షాప్ వద్ద టీ కప్పులు , ఇతర గార్బేజ్ లేకుండా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకునే విధంగా సంబంధిత షాపులకు నోటీసులు ఇవ్వవలసిందిగా సానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. అన్ని పబ్లిక్ టాయిలెట్స్ నందు ఫోమ్ బోర్డు ఏర్పాటు చేసి కాల్ సెంటర్ యొక్క నంబర్ అందులో నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. గాంధీ పార్క్ సందర్శించిన కమిషనర్ పార్కు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గార్బేజ్ లేకుండా శుభ్రం చేయించాలని అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించునపుడు ఎనర్జీ అసిస్టెంట్ వారి పర్యవేక్షణలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ చేయాలని సూచనలను ఇచ్చారు. నేడు కడప నగరం నందు పర్యటించిన గౌరవ కమిషనర్ గారు రోడ్డు ఇరువైపులా,కాలువల పైన అధిక మొత్తంలో పిచ్చి మొక్కలు ఉండటం గమనించి వారం రోజులలో అన్ని డివిజన్స్ నందు మెయిన్ రోడ్స్, ఇంటర్నల్ రోడ్స్ డ్రైన్స్ పై ఎటువంటి మొక్కలు లేకుండా గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసుకుని తొలగించు విధముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు వారి ఇంటిలోని చెత్తను కాలువలు, రోడ్లపై వేయకుండా క్లాప్ ఆటో కి ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ. వేణుగోపాల్ ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ లీల జ్యువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యర్రగుంట్ల రోడ్డులోని సాయి గోల్డ్ ప్లాజాలోని శ్రీ లీల జ్యువెలర్స్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. బుధవారం శ్రీ లీల జ్యువెలర్స్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ శ్రీ లీల జ్యువెలర్స్‌లో లగ్జరి సిల్వర్ జ్యువెలర్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవడం ఎంతో హర్శణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సీఎం సురేష్ నాయుడు, వీఎస్ ముక్తియార్, సినీహబ్ అధినేత రాజేశ్వర్ రెడ్డిలతో పాటు పట్టణంలోని ప్రముఖులు శ్రీ లీల జ్యువెలర్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాలయాలు

విశాలాంధ్ర-గాలివీడు: ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాలయాలని రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డా.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోపన పల్లె గ్రామం లక్కెంవారి పల్లెలో సీతారాముల విగ్రహప్రతిష్ఠ మహో త్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో మనిషి ఆధ్యాత్మిక ఉన్నతికి దోహదం చేస్తాయని తద్వారా ప్రజలు సంస్కృతి, సాంప్రదాయాలతో ఐక్యమత్యం చాటుతూ మెరుగైన సమాజం కోసం కృషి చేస్తారన్నారు. అందుకే పెద్దలు ప్రతీ ఊర్లో గుడి,బడికి అధిక ప్రాధ్యాన్యతను ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత..

విశాలాంధ్ర - వల్లూరు : మండలంలోని గోటూరు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యం పట్టుకున్నట్లు వల్లూరు ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పక్క సమాచారంతో వాహనాలు పరిశీలిస్తుండగా ఒక ఆటోలో 29 మూటలు, 1450 కేజీల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామన్నారు. ఎవరైనా మండలంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

విద్యార్థులు “హర్ ఘర్ తిరంగ”ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భాష్యం విద్యాసంస్థలు ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో “హర్ ఘర్ తిరంగ” కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు భాష్యం విధ్యార్థినీ, విధ్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరంగా జెండా ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు భాష్యం విద్యాసంస్థల తరపున ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విధ్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి జెండాను అందించారు.

విద్యార్థి గురుకులాన్ని సందర్శించిన సీఐ వెంకటరమణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక త్రీ టౌన్ సీఐ వెంకట రమణ ఆయన భార్య రేణుకా దేవి, కుమారుడు కుందన్ కార్తికేయన్‌తో కలిసి బుడ్డాయపల్లెలోని విధ్యార్థి గురుకులంను సందర్శించి చిన్నారులతో సరదాగా గడిపారు. పిల్లల దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ వ్యవస్థాపక చైర్మెన్ విజయభాస్కర్ రెడ్డితో ప్రత్యేకంగా పిల్లల భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే తాను ఈ గురుకులంలో గడిపిన ఈ సమయం జీవితంలో గుర్తుండిపోతుందని, పిల్లల విధ్యాభివృద్ధి కోసం తనవంతుగా రూ.20వేలు అందించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు, సీఐకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేకు చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయిగోల్డ్ ప్లాజాలో శ్రీ లీలా జ్యువెలర్స్‌ను ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ అధ్యక్షులు బొల్లవరం బాషా వరదరాజులరెడ్డికి చిత్రపటాన్ని బహుకరించారు.

దివ్యాంగుల జీవితాలకు వెలుగు సంస్థ భరోసా

గరుండా శిక్షణ, పునరావాస ప్రారంభం - ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డీఎస్పీ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి పట్టణం అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో గరుండా స్కీం క్రింద 18 ఏళ్లు పైబడిన దివ్యాంగులకు శిక్షణ, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బుధవారం వెలుగు కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గరుండా శిక్షణ, పునరావాస కేంద్రం ఇంచార్జి భాగ్యలక్ష్మిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, డియస్పీ డి.కొండయ్య నాయుడులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా గరుండా స్కీం క్రింద శిక్షణ, పునరావాస కేంద్రాలను వేరువేరుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, డియస్పి డి.కొండయ్య నాయుడులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగు సంస్థలో అందుతున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. దానికి తోడుగా మేజర్లైన నాలుగు విభాగాలకు చెందిన దివ్యాంగుల కొరకు ప్రత్యేక శిక్షణ, పునరావాసం కల్పించడం మరింత సంతోషంగా ఉందన్నారు. వెలుగు సంస్థ పురోభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు తప్పక ఉంటాయిని ప్రకటించారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఏనలేని సేవలందిస్తున్న వెలుగు సంస్థ నిర్వాహకులను అభినందించారు. సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గరుండా స్కీం ఇంచార్జి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ కేంద్రం గుర్తించిన నాలుగు విభాగాల్లోని 18 ఏళ్లు పైబడిన దివ్యాంగుల కోసం నైపుణ్య శిక్షణ ఇస్తూ జీవితకాలం పునరావాసం కల్పించే విధంగా కేంద్రాలు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇందులో మొదటి ప్రయత్నంలో 20 మందికి ఉచిత వసతి, శిక్షణ అందిస్తామని చెప్పారు. అలాగే వారికి వివిధ రకాల చేతి వృత్తులపైన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్, ఆడిటర్ కేవిఎస్ ప్రసాద్, డాక్టర్ గోపికృష్ణ, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పూరి శశిధర్ రావు, దేవత డిజిటల్ సతీష్, మస్తాన్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, అడ్వకేట్ స్వామి, ఫోర్డ్ సంస్థ లలితమ్మ, కూరపర్తి పద్మనాభ రెడ్డి, చైతన్య సర్వీస్ సొసైటీ ఎంపీ ఆనందన్, గ్రామజ్యోతి సుభద్ర, ధాత్రి ఫౌండేషన్ స్వాతి చక్రపాణి, అడ్వకేట్ బాలజ్యోతి, రూరల్ సీఐ రమేష్, వెలుగు ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు,సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, సూపరిడెంట్ ఎం.ఉదయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్ సుజాత, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ గీత, టిడిపి నాయకులు రాటకొండ గుర్రప్ప నాయుడు, గంగారపు నవీన్ చౌదరి, డ్యాన్స్ రెడ్డెప్ప, మాకినేని చంద్రశేఖర్, దుబ్బిగాళ్ల భాస్కర్, బాబా మరియు వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక 26వ వార్డు ఇందిరానగర్ లోని మున్సిపల్ ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులకు యస్.ఆర్.లోకల్ వ్లాగ్స్ యస్.ఆర్.స్టూడియో అధినేత సయ్యద్ భాష 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషా చేతుల మీదుగా నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, జామెంట్రీబాక్స్‌లు, పలకలు, జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు షాజహాన్ భాష మాట్లాడుతూ ఉర్దూ స్కూల్ నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తన వంతు చేతనైన సహాయాన్ని అందించిన సయ్యద్ బాషాను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం సయ్యద్ భాష మాట్లాడుతూ తనకున్న దానిలో ప్రతి వ్యక్తి ఎంతో కొంత సామాజిక అభివృద్ధి కోసం త్యాగం చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా తన చేతనయినంత వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు షాజహాన్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ఆషిక్, వారీస్, అజీజ్, ఇర్షాద్, షాహీద్, ఆసిఫ్, సమీ, ఇమ్రాన్, తాహిర్, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రంకొండ ఎస్సైగా మధు రామచంద్రుడు

విశాలాంధ్ర-గుర్రంకొండ: ఎస్సైగా మధురామ చంద్రుడు పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి బదిలీపై వెళ్లగా అతని స్థానంలో ఎస్సై మధు రామచంద్రుడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాచనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త తీసుకుంటామని ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకెళ్తే ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు.

వైద్యురాలిపై హత్యాచార నిందితులను శిక్షించాలి :ఐఎంఏ

విశాలాంధ్ర- పీలేరు : పశ్చిమబెంగాల్లో వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీలేరు ఐఎంఏ కోరింది. పీలేరు పట్టణంలో బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై హత్యకు గురైన వైద్యురాలికి నివాళులర్పించి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ మాటలాడుతు ఇటీవల కాలంలో వైద్యులపై భౌతిక దాడులు పెరుగుతున్న దృష్ట్యా, వాటిని అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యుల రక్షణ చట్టాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సెక్రటరీ డాక్టర్ వై పవన్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవయ్య డాక్టర్ శ్రీనివాస్ గుప్తా డాక్టర్ మమతా గుప్తా, డాక్టర్ రామాంజి డాక్టర్ ఎల్లయ్య , డాక్టర్ అశ్విని డాక్టర్ శ్రమంత్ డాక్టర్ గిరీష్ దేవర డాక్టర్ శివయ్య డాక్టర్ వసీం పాల్గొన్నారు.

సీఐ సాధిక్ అలీకి రాష్ట్రపతి మెడల్

ఇప్పటి వరకు 150 కు పైగా అవార్డులు రివార్డులు
నేడు సిఎం చంద్రబాబు చేతులమీదుగా మెడల్ స్వీకరణ

విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్య జిల్లా పోలీసు విభాగం లో ఎస్ బి 2లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.సాదిక్ అలీ కి రాష్ట్రపతి మెడల్ ను ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడలో గురువారం జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మెడల్ ను స్వీకరించనున్నారు.2002 ఎస్ ఐ గా ఎంపికై పోలీస్ శిక్షణ లో బెస్ట్ ఆల్ రౌండర్ గా ఎంపికై అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మెడల్ తొ పాటు పిస్టల్ ను అందుకున్నారు.2002 లో పి ఎస్ ఐ గా పీలేరు లొ పనిచేసిన అనంతరం కెవి పల్లె ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఇప్పటివరకు 150 కు పైగా ప్రశంసాపత్రాలు,రివార్డులు అందుకున్నారు. ఎస్ ఐ గా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 10కి పైగా పోలీస్ స్టేషన్ లలో పని చేసారు.ఎక్కడపనిచేసిన అధికారుల ప్రజల మన్ననలు పొందారు.2011లో సీఐ గా పదోన్నతి పొందారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్కడ మేజర్ క్రైమ్ జరిగిన పోలీసు అధికారులు సాదిక్ ను పంపటం ఆనవాయితీ.2014 నుంచి 2018 వరకు జిల్లా రెడ్ శాండల్ టీం లోపని చేసి చైనా కు చెందిన అంతర్జాతీయ స్మగ్లర్ లీన్ డాన్ ఫూ ను అరెస్టు చెయ్యటం అప్పట్లో సంచలనం అయింది. ఆ టీం 500టన్నుల ఎర్రచందనం తొ పాటు 3వేలకు మందికి పైగా స్మగ్లర్లను అరెస్టు చేసారు. రాష్ట్ర లో సంచలనం కలిగించిన నగరి మొబైల్ ఫోన్ల దొంగతనం కేసులో కంజర్ భట్ తెగకు చెందిన దొంగలను అరెస్టు చేసి 8కోట్ల విలువ కల్గిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసారు.దేశ ప్రఖ్యాత ఫిక్కీ సంస్థ దక్షిణ భారత దేశంలో తొలిసారి తమ అవార్డు ను ప్రకటించి సాదిక్ కు అందజేసింది. ఇప్పటి వరకు సర్వీస్ లొ రెండు ఎబిసిడి అవార్డులు, ఒక సేవా పతకం తొ పాటు 150 కు పైగా పురస్కారాలు పొందారు.పీలేరు సీఐ గా ఉన్నపుడు కరోనా సమయంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారు. పోలీస్ శాఖలో సమర్థతతో సేవానిరతి కల్గిన సాదిక్ అలీ ఆ శాఖకు రోల్ మోడల్ అని చెప్పటం అతిశయోక్తి కాదేమో.

మిట్స్‌లో యాంటీ ర్యాగింగ్‌పై సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు ముదివేడు పోలీస్ స్టేషన్ వారు మరియు కళాశాల సిబందితో యాంటీ రాగ్గింగ్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటుచేసినారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గజేంద్ర మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ ను అరికట్టడంలో పోలీస్ వారి పాత్ర ఎంతైనా ఉందని, ముదివేడు పోలీస్ స్టేషన్ సిబంది సహకారం అవసరం అన్నారు. ఈ కార్యకమం లో ఏ.ఎస్ ఐ గజేంద్ర మాట్లాడుతూ రాత్రి సమయాన విద్యార్థులు రోడ్ల పైన, అంగళ్ళు పరిసరాలలో తిరగరాదు అని, కళాశాల ప్రాంగణం మరియు అంగళ్ళులో ఉన్న హాస్టల్ యాజమాన్యాలు దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తమ పై ఆఫిసర్లతో సంప్రదించి మత్తు పదార్థాలు, దూమపానాలు అమ్మకాల నిషేధాన్ని అరికడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమం లో అడ్వైసర్ ఆర్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తమలోని దేశ భక్తిని చాటుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి వారు కేంద్రప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమం లో భాగంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరిట వజ్రోత్సవాలను కేంద్రప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ఈఏడాది ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసేందుకు ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా మిట్స్ కళాశాల వారు కళాశాల పై భాగమున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ చేతుల మీదుగా మన త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇళ్లపైనే కాకుండా తమ వాహనాలకు, సైకిళ్లకు జాతీయ జెండా పెట్టుకుని తమలో దేశ భక్తిని చాటుకోవాలని అన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రజా దర్బార్‌లో పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రజాదర్బార్ లో రాష్ట్ర గృహనిర్మాణం, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.దాంతో ప్రజలు పలు సమస్యలతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజా ఫిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు.పలు సమస్యలపై స్పందించి మంత్రి పార్థ సారథితో కలిసి పరిష్కార మార్గం చూపించారు. మిగతా ఫిర్యాదులు కూడా త్వరగతిన పూర్తి చేస్తామని హామీఇచ్చారు. బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించడం, సమస్యలు సంబంధిత అధికారులతో పరిష్కరించడం ఎంతో సంతృప్తి నిచ్చిందని ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం

-ఆర్ బి ఎస్ కే జిల్లా కో- ఆర్డినేటర్.డాక్టర్: శివ ప్రతాప్

విశాలాంధ్ర- పీలేరు : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలించే డీ-వార్మింగ్ కార్యక్రమానికి అందరూ బాధ్యత తీసుకుందామని, అన్నమయ్య జిల్లా ఆర్ బి యస్ కె జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శివప్రతాప్ కోరారు. బుధవారం పీలేరు ఎండిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి కన్వర్జేన్స్ అండ్ కోఆర్డినేషన్ సమావేశం మండల స్థాయి ఉన్నత స్థాయి అధికారులైన యంఆర్ఓ,యం డిఓ,డాక్టర్స్,యంఇఓ పాల్గొన్నారు. డీ-వార్మింగ్ కార్యక్రమం జయప్రదం కావాలంటే, పిల్లలకు ఆరోగ్యవిద్య చక్కగా ఉపకరిస్తుందని యండిఓ ఉపేంద్ర రెడ్డి తెలిపారు. యంఇఓ,దేవేంద్రారెడ్డి వివరిస్తూ స్కూల్ వారిగా పిల్లల సంఖ్య వివరిస్తూ ప్రతి విద్యార్థి మాత్ర వినియో గించే విధంగా టీచర్స్ జాగ్రత వహించాలని సూచించారు. జబ్బుతో ఉండి మందులు వాడుతున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వరాదని,పిల్లలకు ప్రతికూల ప్రభావాలు వుంటే దగ్గర్లో ఆసుపత్రికి సత్వర చికిత్స పొందాలని డాక్టర్లు,రమేష్ రెడ్డి,డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భీమేశ్వరరావు, ఎండిఓ ఉపేంద్ర రెడ్డి, డాక్టర్ రమేష్ రెడ్డి,డాక్టర్.సతీష్ కుమార్, ఎంఈఓ దేవేందర్ రెడ్డి,ఆరోగ్య మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్స్, టీచర్స్ పాల్గొన్నారు.

ట్రిపుల్ఐటీ విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె ట్రిపుల్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ప్రాంగణ ఎంపికల ద్వారా ఇంటర్న్‌షిప్ సాధించిన నిహారిక, ఉదయ్; హేమంత్ విద్యార్థులను డైరెక్టర్ కుమార స్వామిగుప్తా అభినందించారు. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఆర్ అండ్ డి విభాగంలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ విద్యార్థులుగా నియమితుల య్యారు. మార్చి నెలలో ఇక్కడ జరిగిన ప్రాంగణ ఎంపికల ద్వారా ఇంటర్న్ షిప్ సాధించి, మూడు నెలల తర్వాత వారిని నియమించిట్లు కుమారస్వామిగుప్తా వెల్లడించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కొండా రెడ్డి ప్లేస్మెంట్ సమన్వయకర్త వినోద్ కుమార్, అధ్యాపకులు వారిని అభినందించారు.

విద్యా సామాగ్రి పంపిణీ హర్షనీయం

టీడీపీ ఇన్‌చార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పాఠశాలల్లోని విద్యార్థులకు వారికి అవస రమైన వస్తు సామాగ్రిని పంపిణీ చేయ డం హర్షనీయ మని జమ్మల మడుగు అసెం బ్లీ నియోజక వర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముద్దనూరు మండలం ఒంటిగారిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీనాగిరెడ్డి ధాతృత్వంతో విద్యార్థినీ విద్యార్థులకు అవసర మైన యూనిఫామ్, పుస్తకాలు, పెన్నులు పంపిణీ కార్యక్ర మం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపేష్‌రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిం చారు. వ్యక్తిగత స్వార్థాలు అధికంగా ఉన్న నేటి తరుణంలో లక్ష్మీనాగిరెడ్డి వంటి దాతలు సత్కార్యాలకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. సమాజంలోని ఉన్నతవర్గాలకు చెందిన వారు వీరిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలకు తమవంతు తోడ్పాటునందించాలని భూపేష్ పిలుపునిచ్చారు. అనంతరం భూపేష్‌రెడ్డిని పూల మాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

10 రూపాయల నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన 14 రకాల ?10 నాణేలన్ని చెల్లుబాటు అవుతాయని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రూ.10 నాణేముల అవగాహన కొరకు, డీసీసీ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ కె మురళీ మోహన్‌తో కలసి 7 రోడ్ల కూడలి నందు ఈనెల 16వ తేదీన పెద్ద ఎత్తున పది రూపాయల నాణేలను చలామణి జరుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... రూ.10 నాణెం చెల్లుబాటుపై క్లారిటీ ఇచ్చారు. గతంలో కూడా ప్రజల్లో రూ.10 నాణేల చెల్లుబాటుపై అయోమయం నెలకొన్నప్పుడు ఆర్.బి.ఐ ?10 నాణ్యాలన్నీ చెల్లుబాటు అవుతాయని అధికారికంగా ప్రకటించిందన్నారు. అన్ని జాతీయ బ్యాంకులు కూడా పదిరూపాలను నాణేలపై ప్రజల సందేహాలను తీర్చినప్పటికీ రూ.10 నాణెం చెల్లదనే అనుమానాలు సామాన్యుల్లో, వ్యాపారులు, దుకాణదారులు,షాపుల నిర్వాహకుల్లో ఉన్నాయన్నారు ఈ అయోమయానికి తెరదించుతూ రూ.10 నాణెం చెల్లుబాటు అవుతుందని అన్నారు.ఎటువంటి సంకోచం లేకుండా అన్ని లావాదేవీలలో రూ. 10 నాణేలను వినియోగించవచ్చునని తెలిపారు. రూ.10 నాణెం చెల్లదంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ కె మురళీ మోహన్ మాట్లాడుతూ రూ.10 నాణెం చెల్లుబాటు అవుతుందని అన్నారు. కొందరు వర్తకులు రూ.10 నాణేలను తీసుకునేందుకు అంగీకరించక పోవడము తగదని ఆయన అన్నారు. 2009 మార్చి నుంచి 2017 జూన్ మధ్య కాలంలో ఆర్‌బిఐ ఇప్పటి వరకు 14 డిజైన్లలో రూ.10 నాణేలను తయారు చేసి, విడుదల చేసినట్లు తెలిపారు. అన్ని రకాల లావాదేవీల్లోనూ వీటిని ఉపయోగించు కోవచ్చునని, రూ.10 నాణేల పై ఎలాంటి ఆంక్షలు లేవని తెలిపారు. ఇక బ్యాంక్ సేవలు, పొదుపు ఖాతాలు మరియు దేశవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు లభించే లోన్స్ పై అవగాహన కల్పించారు.

ప్రతిష్టాత్మక జర్మన్ ఫెలోషిప్‌నకు ఎంపికైన డా. వాసుగోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగ అధ్యాపకుడు డాక్టర్ వాసు గోవర్ధన రెడ్డి ప్రతిష్టాత్మక అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ రిన్యూడ్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఇది జర్మనీలోని అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫౌండేషన్ పరిశోధకులకు అందించే అత్యంత గౌరవం. ఈ ఫెలోషిప్ కోసం డా. రెడ్డి తన పరిశోధన సమాచారాన్ని జతచేస్తూ ఈ ఏడాది మే మాసంలో దరఖాస్తు చేశారు. ఈనెల 12న తేదీన అవార్డును ప్రకటిస్తూ అధికారిక నోటిఫికేషన్‌ను డాక్టర్ వాసు గోవర్ధన్ రెడ్డి చిరునామాకు వారు పంపారు. ఈ ఫెలోషిప్ వలన అతనికి మూడు నెలల పాటు ప్రఖ్యాత జర్మన్ సంస్థలో పరిశోధన చేసే అవకాశాన్ని అందిస్తుంది. వచ్చే ఏడాది మే 1 నుంచి జూలై 31 వ తేదీ వరకు ఆ దేశంలో పరిశోధన చేసేందుకు ఆహ్వానించింది. ఈయనకు మూడు నెలల కాలంలో నెలకు దాదాపు 3000 యూరోల నెలవారీ స్టైఫండ్‌ను అందజేస్తారు. డాక్టర్ రెడ్డీస్ రీసెర్చ్ ప్రాజెక్ట్, "ఫోటోరెడాక్స్-ఎన్-హెటెరోసైక్లిక్ కార్బెన్ కో ఉత్ప్రేరకము: సేంద్రీయ ప్రతిచర్యల కోసం గ్రీన్ టూల్," వినూత్న, స్థిరమైన పరిశోధనలను ప్రోత్సహించడంలో ఫౌండేషన్ ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులను ప్రోత్సహిస్తుంది. అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫౌండేషన్ ప్రపంచంలోని ప్రముఖ పరిశోధనా నిధుల సంస్థలలో ఒకటిగా విస్తృతంగా గుర్తింపు పొందింది మరియు ఈ ఫెలోషిప్ అందుకోవడం డాక్టర్ రెడ్డి యొక్క అసాధారణమైన విద్యావిషయక విజయాలు పరిశోధనా సామర్థ్యానికి నిదర్శనం. 2006 నుంచి 2009 వరకు జర్మన్ దేశంలో ఇదే పరిశోధన కేంద్రంలో పరిశోధకులుగా డాక్టర్ వాసు గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. ప్రతి రెండేళ్లకోసారి ఆదేశం ఈయనకు ఫెలోషిప్ప ఇస్తుండడం గమనార్హం. అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫౌండేషన్ ఫెలోషిప్ ఎంపికైన డాక్టర్ వాసు గోవర్ధన్ రెడ్డిని యోగి వేమన యూనివర్శిటీలోని వైస్ ఛాన్సలర్ కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ రఘునాథ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పి పద్మ, పలువురు అధ్యాపకులు అభినందించారు. ఉన్నతమైన గుర్తింపుతో విశ్వవిద్యాలయ కీర్తిని పెంచారని ప్రశంసించారు.

ఘనంగా జెండా పండుగ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : 78 వ స్వాతంత్ర్య దినోత్సవ సంద ర్భంగా మండలం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం నందు విద్యార్థులతో 78 వ ఇండి పెండెన్స్ డే సందర్భంగా బి.మఠం అనే ఆకృతిలో ఉండి అందరికి ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారని కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయుడు మహేష్ పాల్గొన్నారు.

నారాయణ స్కూలులో ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనిలో వున్న నారాయణ స్కూల్లో విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజిఎం శ్రీనివాసులు, ఆర్ ఐ కిరణ్ కుమార్లు ముఖ్య అతిథులు గా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్క నారాయణ విద్యాసంస్థల్లోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచడానికి ఈ కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందన్నారు.

శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని చిట్వేల్ మండలం పోలోపల్లి గ్రామపంచాయతీలో శ్రీకృష్ణుడు మందిరం నూతన నిర్మాణానికి బుధవారం ఉదయం ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకుంలు ముక్కా వరలక్ష్మి, తనయులు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే భక్తిభావం పెరగాలన్నారు. .గ్రామస్తులు ఎమ్మెల్యేను,ముక్కా వరలక్ష్మి ని,సాయి వికాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. తీర్థప్రసాదాలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణయ్య యాదవ్,మాదాసు నరసింహ, మన్మథ,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దొంగలు బాబాయ్ దొంగలు

మద్యం దుకాణంలో రూ.4.50లక్ష నగదు అపహరణ- విచారణ చేపట్టిన డీఎస్పీ మురళీనాయక్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. ఇటీవల చోటు చేసుకున్న వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దొంగతనాలపై డిఎస్పీ సీరియస్ అయ్యారు. మంగళవారం రాత్రి కడప-కదిరి మార్గంలో ఓ మద్య దుకాణంలో చోరీ జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ.4.50లక్షల నగుదు దొంగలు దొంగిలించినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న డిఎస్పీ మురళీనాయక్ బుధవారం మద్యం దుకాణాన్ని పరిశీలించారు. ఇదిలావుండగా ఇటీవల కాలంలో మద్యం ప్రియులు వేళాపాళా లేకుండా ఎక్కడి పడితే అక్కడ మద్యం సేవిస్తున్నారు. దీంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఎప్పుడు ఏమిజరుగుతుం దోనని ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. ఇటీవల కొంత మంది ఆకతాయిలు మద్యం సేవించి అర్ధరాత్రి వరకు కేకలు వేస్తూ బైకులపై తిరుగుతుండటం ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. వీరి ఆటకట్టించే తప్ప ప్రజలకు మనశ్శాంతి దొరకదని స్థానికులు చెబుతున్నారు. ఆకతాయిల ఆగడాలను అరికట్టే దిశగా పోలీస్ అధికారులు అడుగువేయాల్సిన అవసరం ఉంది. డిఎస్పీ మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టేందుకు తాము సిద్దంగా ఉన్నామని, మద్యంషాపు చోరీ సంఘటనపై ఆరా తీస్తున్నామన్నారు. త్వరలోనే దొంగలను పట్టుకునేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , గోపవరం
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444